ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**


అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 309 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 15 ఫిబ్రవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## అమెరికా-భారత్ ద్వైపాక్షిక బంధం
# మరింత బలోపేతం





**ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు**
**అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు**
**అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది**
**ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ**

వాషింగ్టన్, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం): అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ అసలు బీసీయే కాదు

**కులగణన సర్వేపై బిజెపి, బిఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం**
**జనగణను తప్పించుకునేందుకే బిజెపి విమర్శలు**
**రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన**
**గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిఎం రేవంత్ వ్యాఖ్యలు**



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం): ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు. కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని ..మిగతా 2లో

## తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం): తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. ప్రస్తుత ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షి నటరాజన్‌ను నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ 2025, ఫిబ్రవరి 14న ఆదేశాలు జారీ చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు పలు కేంద్ర పాలిత ప్రాంతాలు, వివిధ రాష్ట్రాలకు ఇంచార్జులు, ప్రధాన కార్యదర్శులను నియమిస్తూ ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ నియమాకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తెలంగాణతో పాటు రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, 9 రాష్ట్రాలకు ఇంచార్జులు, కార్యదర్శులను నియమించింది ఏఐసీసీ. మరికొన్ని రోజుల్లో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ హై కమాండ్ రాష్ట ఇంచార్జ్‌ను మార్చడం గమనార్హం. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా నియమితులైన మీనాక్షి నటరాజన్.. 2009లో మధ్యప్రదేశ్‌లోని మాండసోర్ నుంచి ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ లో కింది స్థాయి నుంచి ఎదిగిన నాయకురాలిగా మీనాక్షి నటరాజన్ కు మంచి పేరుంది. ప్రస్తుతం మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ టీమ్‌లో కీలక సభ్యురాలిగా ఉన్నారు. రాహుల్ గాంధీకి సన్నిహితంగా ఉండే నేతను తెలంగాణ ఇంచార్జ్ గా నియమించడం గమనార్హం.

## మాజీ సీఎం కేసీఆర్‌ను తన కూతురు వివాహా పత్రికను అందజేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



మాజీ సీఎం కేసీఆర్‌కు తన కూతురు వివాహ ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

దేవరకద్ర, ఫిబ్రవరి 14(ప్రభాత ఉదయం): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ని తన కూతురు వివాహానికి హాజరుకావాలని దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి పెళ్లి పత్రికను అందజేశారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మార్చ్ 6 న తన కూతురు ప్రీతి రెడ్డి ,భరత్ రెడ్డిల వివాహం సందర్భంగా వివాహ మహోత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను మాజీ సీఎం కేసీఆర్ కు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందజేసి ఆహ్వానించారు.



## వేల కోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా?

**రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెల్తారా**
**నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం): తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ ..మిగతా 2లో

## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

**దంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి**
**గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం**



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం): గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహంరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హరీష్ రావు మండిపడ్డారు. జీహెచ్‌ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శుక్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండి పడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపుర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మం÷న్సీ లెక్క చేస్తున్నారని విమర్శించారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని.. రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే డంపు యార్డు రద్దు చేయాలని ..మిగతా 2లో



## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

**పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు**
**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు**
**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి**

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం): తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ..మిగతా 2లో



## ప్రియాంక జీ
## మా స్కూటీలు ఏమయ్యాయి?

### గద్వాలలో కళాశాల విద్యార్థినుల పోస్టుకార్డు ఉద్యమం

### కాంగ్రెస్ ప్రభుత్వ స్కూటీల గ్యారెంటీపై నిరసన

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి14(ప్రభాత ఉదయం)ప్రియాంక జీ..... మా స్కూటీలు ఏమయ్యాయి?' అంటూ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళశాల, ఎంఏఎల్ డి కళాశాల, ఎస్వీయమ్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయినా స్కూటీల హామీని అమలు చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గద్వాల జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలల విద్యార్థులు శుక్రవారం పోస్టుకార్డు ఉద్యమం ద్వారా నిరసన వ్యక్తం చేశారు. 18 ఏళ్లు పైబడిన యువతులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామంటూ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ఏమైంది అంటూ ప్రశ్నించారు. 'మీరిచ్చిన స్కూటీల హామీని మర్చిపోయారేమోనని అనుకుంటున్నాం. అందుకే దానిని గుర్తుచేస్తూ పోస్టుకార్డులు పంపుతున్నాం..' అంటూ విద్యార్థినిలు రాసిన ఆ పోస్టుకార్డుల్లో పేర్కొన్నారు.

**ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..**

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సరూర్ నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ పేరిట నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఏఐసీసీ ప్రధానకార్యదర్శి ప్రియాంకగాంధీ 18 ఏళ్లు నిండిన ప్రతి అమ్మాయికి ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలు మరియు మహిళలకు ఆర్థిక సహాయం రూ.2,500 ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. మాయమాటలతో రాష్ట్రంలో ఉన్న విద్యార్థినిల కుటుంబాలు కోటి ఆశలతో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అధికారంలోకి 15 నెలలు గడుస్తున్న ఉచిత స్కూటీ లా ఊసెత్తడం లేదు అని వారు విమర్శించారు. జిల్లా కేంద్రంలో గల జిల్లా కేంద్రంలో గల డిగ్రీ కళాశాలలో గద్వాలతో పాటు మారుమూల గ్రామాల నుంచి డిగ్రీ చదువుకునేందుకు ప్రతి రోజూ కళాశాలలకు వచ్చి వెళ్తున్నారని, ఇలా ప్రతిరోజూ బస్సుల్లోనూ, ఆటోల్లోనూ రాకపోకలు సాగించే క్రమంలో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ బస్సు సౌకర్యం ఉన్న మార్గాల్లో మా కళాశాలల సమయాలకు అనుగుణంగా అవి రావడం లేదని, ఒకవేళ వేచి చూసినా బస్సులన్నీ నిండిపోయి ఉ ంటున్నాయన్నారు. బస్సులలో కనీసం ఎక్కేందుకు కూడా చోటు ఉండడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీల హామీను సాధించేంత వరకు పోస్ట్ కార్డుల ద్వారా నిరసన తెలియజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమించి విద్యార్థినిలకు ఇచ్చిన హక్కులను సాధించుకుంటామని అన్నారు.

## వేల కోట్లు ఎగవేస్తున్న వారి నుంచి
## రికవరీ చేశారా?

మొదటి పేజీ తరువాయి...

కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత.. అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకర్లు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు అందించాల్సిన అవసరాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లారు. పశుపోషణ, మత్స్యపరిశ్రమ, కృషి ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పోషకాహార భద్రతను మెరుగుపరచడం కోసం చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, నాబార్డ్ ప్రతినిధులు, బ్యాంకింగ్ రంగ ప్రముఖులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలం.. బలగం అంతా యూత్ కాంగ్రెస్సే

### చంద్రబాబు, కెసిఆర్ మూలాలు యూత్ కాంగ్రెస్ నుంచే
### తెలంగానలో అధికారంలోకి రావడంతో యూత్ కృషి
### కష్టపడి పనిచేస్తే పదవులు అవే వస్తాయి
### యూత్ కాంగ్రెస్ నేతల బాధ్యత స్వీకరణలో సిఎం రేవంత్



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం): ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చందరబాబు, కెసిఆర్ లాంటి వారంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ నేతల ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితో పాటు పార్టీలోని అగ్ర నాయకులు అంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని.. అది యూత్ కాంగ్రెస్‌కు ఉన్న పవర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మిట్టపలి వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని.. అనిల్ యాదవ్, బల్మూరి వెంకటే ఇందుకు నిదర్శమని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికి పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ చెందుతున్నారు.. టైమ్ వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయి.. ఎవరూ పోరాటం ఆపొద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద ర.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారని.. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ దేనని అన్నారు. మాకు పాలనే సరిపోతుందని.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మీరే తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇస్తామన్నారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే.. కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారని.. సొమ్ముతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడండని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడండని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పోరాడిన అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామన్నారు. '37 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించాం. ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనాలి. పార్టీలో కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుంది. పైసలు ఉంటే ఎన్నికల్లో గెలవరు.. ప్రజాబలం ఉంటేనే గెలుస్తారు. పార్టీ కోసం కష్టపడకుండా కేవలం నాయకుల చుట్టూ తిరిగితే మాత్రం పదవులు ఉండవు. కేవలం డబ్బులతోనే రాజకీయాల్లో విజయం సాధిస్తామని అనుకోవద్దు. గల్లీ నుంచి పోరాడితేనే దిల్లీ వరకు ఎదిగే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు.

# ప్రధాని మోడీ అసలు బీసీయే కాదు

మొదటి పేజీ తరువాయి...

బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజెల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాంలోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓఅఆ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరుగనున్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.



## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం) గద్వాల మండలంలోని పరమాల గ్రామం శివారులో పేకాట శిబిరంపై శుక్రవారం పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 5 మందిని అరెస్టు చేయగా మరో 5గురు పరారి అయినట్లు గద్వాల రూరల్ ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. వారి నుంచి రూ.10,490 నగదు, 5 సెల్ ఫోన్లు, 5 మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల బూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారని.. ఇందిరమ్మ కాలం నాటి ఎమ్జ్గ÷న్సీని తలపిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టారని.. ఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేశారంటూ మండిపడ్డారు. రుణమాఫీ, రైతు బందు, మహాలక్ష్మి, ఇలా అన్నీ మోసమే అని అన్నారు. గుమ్మడిదల రైతుల కోరిక మేరకు డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పకుండా అసెంబ్లీ వేదికగా గుమ్మడిదల ప్రజల తరపున పోరాటం చేస్తామని... ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు. ఎయిర్ ఫోర్స్ వాళ్లు కూడా ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని.. అయినా పట్టించుకోవడం లేదన్నారు. టిప్పర్లు, పోలీసులను వెనక్కి తీసుకోవాలని.. ఏర్పాటు నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కళ్లు తెరవకుంటే తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. చేతిలో అధికారం ఉందని బలవంతంగా పని చేయవద్దన్నారు. రెండు సార్లు హైకోర్టు చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాల మేరకు పనులు ఆపాలని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్లను హెచ్చరిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# క్రీడలు యువతకు భవిష్యత్తులో ఎంతో దోహదం: ఎమ్మెల్యే జిఎంఆర్





క్రికెట్ పోటీలను ప్రారంభించడానికి వస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి



క్రికెట్ పోటీల్లో బౌలింగ్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, ఫిబ్రవరి 14(ప్రభాత ఉదయం) క్రీడలు యువతకు భవిష్యత్తులో ఎంతో దోహదం చేస్తాయనిదేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కొత్తకోట ప్రీమియర్ లీగ్(%ఖూా%) క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్యే రవీందర్ నాథ్ రెడ్డి తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం రాఘవేంద్ర స్వామి దేవాలయంలో ఉడిపి పీఠాధిపతి స్వామి వారు విచ్చేసిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని... పట్టణంలోని బి పి ఆర్ గార్డెన్స్ లో టీచర్ భక్తరాజ్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, తదనంతరం కౌకుంట్ల మండలం వెంకటగిరి లో బుచ్చిరెడ్డి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే జియంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్,మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, కాంగ్రెస్ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర రెడ్డి, బి ఉ మామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొలి ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య సేవలు మరువలేనివి

బద్వేల్, ఫిబ్రవరి14(ప్రభాత ఉదయం) : ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి దామోదర్ సం జీవయ్య జయంతి ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు పచ్చ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దామోదర్ సంజీవయ్య సేవలను గుర్తు చేసుకున్నారు. నిజాయితీ గల ఆయన పాలన గురించి చర్చించుకున్నారు. అలాంటి మహనీయుల పేరు చిరకాలం చరిత్రలో నిలిచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రములో మహనీయ ల జయంతి ఉత్సవాల కమిటీ మాజీ అధ్యక్షులు పంబాల రాజు, మంత్రి చంద్రశేఖర్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్యాసారం శంకర్ రావు మాదిగ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గొడుగు సంజీవ, నాయకులు కావలి అనంతరాం, పత్యార నర్సింహ్మా, కె.సంతోష్, వి. – ప్రీతమ్ రాజ్, వీర్లపల్లి నవీన్, ప్రసాద్, పద్మ, బండి నర్సింహ్మా, బొట్టు మహేశ్, జి.మోహన్ రావు లు పాల్గొన్నారు



ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యంత్రి దామోదర్ సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న దళిత నాయకులు



## నేడు గగన్ పహాడ్, కాటేదాన్, శివరాంపల్లిలలో విద్యుత్ సరఫరాల అంతరాయం

### కిస్మత్ పూర్, హిమాయత్ సాగర్, ఇబ్రహీం బాగ్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 14(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం వివిధ మరమత్ర నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ ఈ సెక్షన్ పరిధిలో గల జై భవాని, సిలికాన్ రబ్బర్, మెట్రో మాల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ప్రాంతాలైన శాతం రాయి పారిశ్రామిక వాడ, మెట్రో వెనక వైపు, సిలికాన్ రబ్బర్, జై భవాని ప్రాంతాలలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.

**కాటేదాన్ లో...**

కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల దుర్గా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు దుర్గా నగర్, దుర్గా హి ల్స్, టీఎన్జీవోస్ కాలనీ, అయ్యప్ప స్వామి ఆలయం, మైలార్దేవ్పల్లి కల్లు కాంపౌండ్, శాంతినగర్, గణేష్ నగర్, సప్న టాకీస్ ప్రాంతం, లక్ష్మి గూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి ఒకటిన్నర గంటల వరకు లక్ష్మిగూడ గ్రామం, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రాజీవ్ గృహకల్ప, వాంబే కాలనీ, బృందావన్ కాలనీ, గణేష్ నగర్, గంగోత్రి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి ఒకటిన్నర గంటల వరకు గంగోత్రి విద్యుత్ ఫీడర్ పారిశ్రామిక వాడ, గణేష్ నగర్, పైనీరు స్కూల్, బాబా టెంట్ హౌస్, షమా టెంట్ హౌస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

**శివరాంపల్లి లో...**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్ల నిమిత్తం శనివారం ఉదయం 11:30 గంటల నుండి 12 గంటల వరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గోల్డెన్ సిటీ, డైమండ్ సిటీ, బెస్ట్ ప్రైస్, ఖాద్రి హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని స్నేహిత హిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో స్నేహిత హిల్స్ ఫేస్ 1, 2, రాయల్ ఓక్ ఫర్నిచర్, ఇండియన్ స్కూల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ ఇన్చార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వేశ్వర్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రీ సాయి కాలనీ, గవర్నమెంట్ స్కూల్, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ స్కూల్, ఎన్ఆర్ఐ టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్ 1,2, సిఎల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చ్, కృతి విల్లాస్, కిస్మత్పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు కిస్మత్పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, శివస్థాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మిత్ర కాలనీ, వినాయక్ నగర్, మారుతి కాలనీ, ఎస్సీ బస్తీ, శ్రీకృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విల్లాస్, ఓ ఎన్ ఎక్స్ విల్లాస్, గృహ శిల్పి, గిరిదారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్, డిఫెన్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు ఆర్ వి నిర్మాణ్, ట్రంప్ విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కేవ్ విల్లా, ఖాద్రీ ఎన్నారై, విద్యాపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు సరస్వతి విద్యాపీఠం, భవాని కాలనీ, సిరి ఎంక్లేవ్, శ్రీనివాసం ఎంక్లేవ్, ధాత్రి లేఅవుట్, ఆనంద్ నగర్, కృష్ణానగర్, శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగిర్, పోచమ్మ టెంపుల్, వికాస్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందన్నారు.

**ఇబ్రహీం బాగ్ లో...**

ఇబ్రహీం భాగ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల పంచవటి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 1:30 నుండి 2:00 వరకు పంచవటి కాలనీ, న్యూ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 నుండి 22 వరకు, సెక్టర్ 4 రోడ్ నెంబర్ 25, మహాత్మా గాంధీ పార్క్ సైడ్, పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటలనుండి 10:30 వరకు బైయూత్ కాలనీ, తిరుమల హిల్స్, కిబ్రా కాలనీ, డాలర్ హిల్స్, మణికొండ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు కేపిఆర్ కాలనీ, మణికొండ గార్డెన్, సుందర్ గార్డన్, ఆంధ్ర బ్యాంకు ప్రాంతం, పోచమ్మ కాలనీ,9 బార్ పక్కన, పుప్పాలగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు పు ప్పాలగూడ గ్రామం, మారుతీ నగర్, దుర్గా నగర్, రవీంద్ర కాలనీ, గోల్డెన్ ఓరియన్, మానస అపార్ట్మెంట్, ఎల్ఐసి కాలనీ, సెక్రటేరియట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అల్కాపూర్ సెక్టర్ 2ఏ, టు బి, సి, డి, సెక్రటేరియట్ కాలనీ, ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, డాలర్ హిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు శ్రీరామ్ కాలనీ, సెకరేట్రేట్ కాలనీ, హనుమాన్ నగర్, విజేత పక్కన, ఫ్రెండ్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు భాగ్యలక్ష్మి కాలనీ, హుడా కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, తులిప్ గార్డెన్, బి ఆర్ సి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బి ఆర్ సి, సాయి చంద్ర కాలనీ, వినాయక్ నగర్ ఫేస్ 1, లక్ష్మీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు లక్ష్మీ నగర్, సత్యమ్మ గార్డెన్, మర్రిచెట్టు సర్కిల్, తుల్జీరాం విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు తుల్జీరాం టెంపుల్ వెనక ప్రాంతం, అల్కాపూర్ రోడ్ నెంబర్ 16,23, 25 నుండి 30 వరకు, సెక్టర్ 4 లలో విద్యుత్ సరఫరాలో అంతరేముంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె సంతోష్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్., ఫిబ్రవరి14(ప్రభాత ఉదయం): శివరాంపల్లి సెక్షన్ పరిధిలోని 11కేవీ పీడర్ మరమ్మతు ల కారణంగా ఈ నెల 15న ఉదయం 11:30 గంటల నుంచి 12 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. గోల్డెన్ సిటీ, డైమండ్ సిటీ, బెస్ట్ ప్రైజ్, ఖాద్రీ హిల్స్ ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదన్నారు.

**12 గంటల నుంచి 1:30 గంటల వరకు :**

దుర్గానగర్ 11 కేవీ పరిధిలో మద్యాహ్నం 12 గంటల నుంచి 1.30 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా దుర్గానగర్, దుర్గా హిల్స్, టీఎన్జీవోస్ కాలనీ, అయ్యప్ప స్వామీ దేవాలయం, మైలార్దేవుపల్లి కల్లు కాంపౌండ్ పరిసర బస్తీలు, శాంతినగర్, గణేశ నగర్, స్వప్న టాకీస్ తదితర ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదన్నారు.

అదే సమయంలో లక్ష్మీగూడ ఫీడర్ పరిధిలోకి వచ్చే లక్ష్మీగూడ బస్తీ, హౌసింగ్ బోర్డు కాలనీ, రాజీవ్ గృహకల్ప, వాంబే కాలనీ, బృం దావన్ కాలనీ, గణేశ్ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ లలో కరెంటు ఉండదన్నారు.


11కేవీ గంగోత్రి పీడర్ పరిధిలోని గణేశనగర్, పయనీర్ స్కూల్, బాబా టెంట్ హౌ జ్, షమా టెంట్ హౌజ్ ప్రాం తాలలో సైతం కరెంటు సరఫరాలో అంతరాయం ఉ ంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యానికి సహకరించాలన్నారు.



కళాశాలలోకి వచ్చిన పాము

## మహవీర్ ఇంజనీర్ కళాశాలలోకి పాము

బుద్వేల్, ఫిబ్రవరి14(ప్రభాత ఉదయం) : శుక్రవారం బండ్లగూడ పల్లెచెరువు పక్కన గల మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలోకి పాము రావడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఆందోళనకు గురైనారు. కొద్ది సేపు పాము ను చూస్తునే ఉ ండిపోయారు. పక్కనే చెరువు, పొలాలు ఉండటంతో పాము ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోకి వచ్చి ఉంటుందని అనుకున్నారు. సోషల్ మీడియాలో విద్యార్థులు కళాశాల లోకి పాము వచ్చిన సంగతి పోస్ట్ చేయడంతో అందరు చర్చించుకున్నారు.



## వక్ఫ్ బోర్డు సీఈఓను సన్మానించిన పసియుద్దిన్

శంషాబాద్, ఫిబ్రవరి 14( ప్రభాత ఉదయం ) వక్ఫ్ బోర్డ్ సీఈవో మొహమ్మద్ అసదుల్లా ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సన్మానించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గురువారం ఆయన కార్యాలయానికి వెళ్లి శాలువా పూలమాలలతో సన్మానించారు. పసియోద్దీన్ తో పాటు హమీదుల్లా నగర్ హాజరత్ సయ్యద్ అమానుల్లా షా ఖాదర్ దర్గా ముతా వలి. మహమ్మద్ మహబూబ్ తో కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు.





## శ్రీ కృష్ణ పరమాత్మ అభిషేక.. పూజ కార్యక్రమం

### పాల్గొన్న మాజీ జడ్పి వైస్ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్,మాజీ ఎంపిపి,మాజీ కౌన్సిలర్లు

కొత్తకోట , ఫిబ్రవరి 14(ప్రభాత ఉదయం) మున్సిపాలిటీ కేంద్ర శివారులో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయంలో.. శ్రీ కృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం రెండో రోజు ఘనంగా జరిగింది. శుక్రవారం జరిగిన అభిషేక కార్యక్రమంతో పాటు.. జరిగిన వివిధ పూజా కార్యక్రమాలలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిణి విశ్వశ్వర్ ,మాజీ ఎంపిపి సాక రమాదేవి బాలనారాయణ ,మాజీ ఎంపిటీసి సుమిత్ర వామన్ గౌడ్ , బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు బీమా ప్రసన్నలక్ష్మి బంగారయ్య ,6వ వార్డు మాజీ కౌన్సిలర్ చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి,మాజీ కో అప్షన్ సభ్యురాలు సుజాత అద్వాని శ్రీనివాసులుతో పాటు మహిళలు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేసి తమ భక్తిని చాటారు.

## శివ స్వాముల నిత్యాన్నదానం కోసం మాజీ మార్కెట్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి 5116 రూపాయల ఆర్థిక సహాయం



శివ స్వాముల నిత్యాన్న దానానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట, ఫిబ్రవరి 14(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో శివ స్వాముల సేవ సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న శివస్వాముల నిత్యాన్నదానం కోసం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి రూ. 5116 విరాళం గా శివ స్వాములకు అందించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శాంతిరెడ్డి, శ్రీనివాస్, జీ. శేఖర్ రెడ్డి, మహేష్, , సహదేవుడు, రాములు పాల్గొన్నారు.

## అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐడీబీఐ బ్యాంకు చేయూత




అత్తాపూర్ బ్రాంచి ఐడీబీఐ బ్యాంకు మేనేజర్ శ్రీలతను సన్మానిస్తున్న ఎం ఈ ఓ శంకర్ రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత లు



మంచి నీటి ఆర్ ఓ ప్లాంటును ప్రారంభిస్తున్న ఐడీబీఐ బ్యాంకు మేనేజర్ శ్రీలత

బుద్వేల్, ఫిబ్రవరి14(ప్రభాత ఉదయం): పేద, మద్య తరగతి విద్యార్థులు చదువుకునే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు బ్యాంకులు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేయడం సంతోషకరమైన విషయమని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అత్తాపూర్ శాఖ ఐడీబీఐ బ్యాంకు మేనేజరు శ్రీలత, సిబ్బంది శారద , వెంకటేశ్ లు ముందుకు వచ్చి శుక్రవారం మంచినీటి సౌకర్యం కోసం ఆర్ ఓ ప్లాంటు, 11 కుర్చీలు, రెండు అల్మారా లు అందజేశారు. అందుకు సంబందించిన రశీదు లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత కు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ సమక్షంలో అం దజేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున బ్యాంకు మేనేజరు శ్రీలత తో పాటు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంఈఓ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, ప్రభుత్వపాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెం దుతుందన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో ఉన్న ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఇప్పటికే దాతలు సహకరిస్తున్నారని, ఎవరు ముందుకు వచ్చిన వచ్చి వారికి స్వాగతం పలికి పాఠశాలలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాజేంద్రనగర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, ఉపాధ్యాయులు జ్యోతి, కమలమ్మ, అనిత, క్రిష్ణవేణి, సురేశ్ లు పాల్గొన్నారు.

## ఉప్పర్‌పల్లిలో ఘనంగా ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర స్వామీ పుష్కర బ్రహ్మోత్సవాలు





పూజలలో పాల్గొన్న సామ యమున – సామ భూపాల్ రెడ్డిలు.. దేవాలయ ప్రదక్షణ చేస్తున్న సామ భూపాల్ రెడ్డి దంపతులు

బుద్వేల్, ఫిబ్రవరి14(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం పుష్కర(12)వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాలు . ఆలయ ధర్మకర్త సామ యమున – భూపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం సుప్రభాత సేవ, విశ్వక్సేనా పూజ, స్వామివారికి అభిషేకాలు, నీరాజన మంత్రపుష్పము నిర్వహించారు. 15వ తేదీన అర్చన, సహస్రనామార్చన, ఎదుర్కోలు ఉత్సవము నిర్వహించనున్నారు. మద్యాహ్నం 12:15 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామీ కళ్యాణ మహోత్సవం కు ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు స్వామీ వార్ల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం గ్రామోత్సమ నిర్వహించనున్నారు. 16వ తేదీన ఉత్సవ మూర్తుల స్వపనము, వసంతోత్సవము, అష్టాక్షరి హెూమం , పూర్ణహుతి. ద్వజ ఆరోహణము, పవళింపు సేవ కార్యక్రమాలు ఉంటాయని సామ యమున భూపాల్ రెడ్డిలు తెలిపారు

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



జలమండలి మేనేజర్ సాయికిరణ్ గౌడ్ సన్మానిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

## ప్రజలకు మంచినీటి ఇబ్బంది లేకుండా అధికారులు పనిచేయాలి: ఎంపీ ఈటల రాజేందర్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 14(ప్రభాత ఉదయం) జలమండలి అధికారులు రాబోయే వేసవిలో ప్రజలు మంచినీటి ఇబ్బందికి గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సూచించారు. శుక్రవారం నాగారం, దమ్మాయిగూడ సెక్టర్ జలమండలి మేనేజర్ సాయికిరణ్ గౌడ్ ని మల్కాజిగిరి పార్లమెంటరీ సభ్యులు ఈటల రాజేందర్ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... సకాలంలో ప్రజల ఫిర్యాదులకు స్పందిస్తూ స్థానిక జలమండలి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చేస్తున్న సాయికిరణ్ గౌడ్ అధికారుల అందరికీ ఆదర్శం అని అభినందించారు. ప్రజా సమస్యలు తీర్చడంలో ప్రభుత్వ అధికారులు ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా జలమండలి మేనేజర్ సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ ...స్థానిక ఎంపీ శాలువా కప్పి సన్మానం చేయడం, ప్రశంసించడం సంతోషంగా ఉందని నాగారం సెక్షన్ కి సంబంధించి ఏమైనా నీటి సమస్యలు ఉంటే నాగారం సెక్షన్ ఆఫీసు లో ఫిర్యాదు చేయాలని వాటిని పరిష్కరించడానికి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకురాలు , చర్లపల్లి డివిజన్ బిజెపి మహిళా నాయకురాలు డాక్టర్ దాత్రిక స్వప్న, మల్లాపూర్ డివిజన్ బిజెపి మహిళా నాయకురాలు జ్యోతి, బోరబండ డివిజన్ గ్రేటర్ హైదరాబాద్ బిజెపి నాయకులు శివ శంకర్, కుమార్, నిర్మల, లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర్లు, యాదగిరి, శ్రీనివాస్, రామకృష్ణ, పాండురంగారెడ్డి తదితర నాయకులు పెద్ద మొత్తంలో హాజరయ్యారు.



## బేతల్ గాస్పల్ చర్చ్ నిరు పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం అభినందనీయం

### విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో ఆసక్తి కనపరచాలి

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం) విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో ఆసక్తి కనపరచాలనీ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ బేతల్ గాస్పల్ చర్చ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. అందులో విజేతలుగా నిలిచినవారికి గురువారం బేతల్ గాస్పల్ చర్చ్ పాస్టర్ గోపి నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వారి చేతుల మీదుగా విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బేతల్ గాస్పల్ చర్చ్ పాస్టర్ గోపి గతం నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. చదువుకునే పిల్లలకు ఉచితంగా ట్యూషన్స్ చెప్తూ, భోజనం పెట్టడం అభినందించే విషయం అని అన్నారు. పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తూ వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తున్న పాస్టర్ గోపి కి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## సిఐ రాజేష్‌కి శుభాకాంక్షలు తెలిపిన కలికోట శంకర్

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం) కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా రాజేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్, బాలాజీ నగర్ సెక్టార్ ఎస్ఐ లుగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరావు లకు కూకట్‌పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కలికోట శంకర్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్ కలిసి వారికి పూల బోకే అందజేసి, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రవణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వరూప గౌడ్, బండి సుధ, ఎండి అక్బర్, శ్రీకాంత్ ముదిరాజ్, పండు ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండీ. జంగీర్, బాలాజీనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుల్తాన్, అంజి రెడ్డి, శంకర నాయక్, బాలయ్య,వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చింతరేవుల ఆంజనేయస్వామిని దర్శించుకున్న రాష్ట్ర అదనపు డైరెక్టర్ డాక్టర్ లింగరాజు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి14(ప్రభాత ఉదయం)ధరూర్ మండలం పెద్ద చింతరేవుల గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయ స్వామి వారిని శుక్రవారం ఆయుష్మాన్ భారత్ తెలంగాణ రాష్ట్ర అదనపు డైరెక్టర్ డాక్టర్ లింగరాజు దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారిని ఆలయ అర్చకులు శాలువా తో సన్మానించారు.వారి వెంటా ఆలయ ధర్మకర్త సి.గిరిరావు, ఆలయ ప్రధాన అర్చకులు, తదితరులు పాల్గొన్నారు



చింతరేవుల ఆంజనేయస్వామిని దర్శించుకున్న డాక్టర్ లింగరాజు

# మహా శివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి14(ప్రభాత ఉదయం)శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో మహ శివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు మహాశివరాత్రి మహోత్సవాలపై సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుంచి మార్చ్ 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి మహోత్సవాలను ప్రతి ఏడాది మాదిరిగానే ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అందరూ ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయం ఈ.ఓ, తహసిల్దార్, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోని పనులను చేపట్టాలన్నారు. ఎందుకోసం ప్రత్యేకంగా ఓ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రసాదం పంపిణీ కోసం ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, అంగ వైకల్యం ఉన్న భక్తులకు ప్రత్యేక సేవలు అందించాలని, క్యూలైన్లను క్రమంగా నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విఐపి సందర్శనల సమయంలో ప్రత్యేకంగా ప్రోటోకాల్ నిర్వహణకు సంబంధించిన చర్యలు చేపట్టాలని తహసిల్దార్ కు సూచించారు. ప్రోటోకాల్ ప్రకారంగా భద్రత, ఇతర సౌకర్యాలను పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని తహసిల్దార్ కు ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్, త్రాగునీరు, లైటింగ్ వాటిపై దృష్టి పెట్టాలని అన్నారు. పుష్కరఘాట్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణకు, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించాలని పోలీసు శాఖకు సూచించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పట్టణంలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆలయ పరిసరాల్లో 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య అధికారినికి ఆదేశించారు. అగ్నిమాపక యంత్రం సిద్ధంగా ఉంచాలని, ప్రధాన రహదారుల వెంట ప్రత్యేక ఆర్టీసీ బస్సులు అదనంగా నడపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్లు, భవనాల శాఖ రహదారులకు అవసరమైన చిన్న చిన్న మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. పర్యాటకులకు సక్రమమైన గదులు ఉండేలా ఏర్పాట్లు చేయాలని పర్యాటక శాఖ అధికారులను సూచించారు. పుష్కర ఘాట్ వద్ద ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పార్కింగ్, బార్కెడింగ్,క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలన్నారు.మహా శివరాత్రి మహోత్సవాలను భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా, అత్యుత్తమ నిర్వహణతో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమర్థంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,ఈ.ఓ పురేందర్,తహసీల్దార్ మంజుల,మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



గద్వాల జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 14(ప్రభాత ఉదయం) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ వారి డైరీ క్యాలెండర్ను జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ సంధ్యా కిరణమై, డాక్టర్ జి రాజు, డాక్టర్ రిజ్వానా తనివిర్, డాక్టర్ ప్రసన్న రాణి, సూపరింటెండెంట్ ముని ప్రసాద్,హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, ఏఎస్ఓ తిరుమలేష్ రెడ్డి, డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి, డీడియం రామాంజనేయులు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అమరజవాన్లకు ఘన నివాళి



గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి14(ప్రభాత ఉదయం) పుల్వామా దాడిలో అమరులైన వీరజవాన్లకు శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో గద్వాలలోని ఎంఎఎల్ డి కళాశాలలో వీర పుల్వామా అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని అన్నారు. దేశసేవలో నేటి యువత ముందుండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగరో ఉపాధ్యక్షులు నరేష్ పటేల్, రఘువంశి, సత్యారెడ్డి అమర్నాథ్ రెడ్డి, చందు గణేష్, విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి

### రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి

### నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం సూచన

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రభాత ఉదయం):** నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 24 మందికి సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకమైన ఆర్‌టిఎ సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు.





## ఏసీబీ వలలో జిల్లా డిపిఓ, పంచాయతీ కార్యదర్శి

### గద్వాల జిల్లాలో ఏసీబీ దాడులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14(ప్రభాత ఉదయం) ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏర్పాటు చేసిన వెంచర్ లే అవుట్ అప్రూవ్ కోసం ఓ పంచాయతీ కార్యదర్శి రూ.2లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారుల వలపన్ని పట్టుకున్నారు. ఈ ఘటన గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ సిహచ్ బాలకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామ శివారులో సర్వే నంబర్ 435/ఏ లో గల 4 ఎకరాల భూమిలో షేక్ అన్సార్ ఉల్లా షరీఫ్ అనే వ్యక్తి అన్నపూర్ణ గ్రీన్ ల్యాండ్ ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్ నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో వెంచర్ ఏర్పాటులో లోటుపాట్లు ఉన్నాయని లే అవుట్ సరిచేసుకోవాలంటూ డిపీఓ శ్యాం సుందర్ నోటీసులు అందజేశారు. లే అవుట్ అనుమతుల కోసం రూ.3 లక్షల పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేయడంతో... జిల్లా పంచాయతి అధికారి శ్యాం సుందర్ సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి రూ.2లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. శుక్రవారం వెంచర్ మేనేజర్ మహ్మద్ అజాజ్ లే అవుట్ అప్రూవ్ కోసం రూ.2లక్షలు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఏసీబీ డిఎస్పీ సిహెచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు రెడ్ హ్యాడెడ్ గా పట్టుకున్నారు. డిపీఓ శ్యాం సుందర్ సూచనల మేరకు లే అవుట్ అప్రూవ్ కోసం రూ.2లక్షలు డిమాండ్ చేసినట్లు అందులో రూ.1.50లక్షలు డీపీఓకు, రూ.50వేలు పంచాయతీ కార్యదర్శి తీసుకోనున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని డీపీఓ కార్యాలయంలో ఏసిబి బృందం సోదాలు నిర్వహించి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ ఏసీబీ దాడులలో డీఎస్పీ బాలకృష్ణ, సిఐ షేక్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని, ఎస్ఐ లింగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఈ విషయంలో ఎవరూ భయపడవద్దని, ఫిర్యాదుదారులకు అండగా ఉంటామని ఏసీబీ డిఎస్పీ బాలకృష్ణ పేర్కొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608